## గౌరవనీయులైన న్యాయమూర్తి: శ్రీ గుడిసేవ శ్యామ్ ప్రసాద్
## క్రిమినల్ అప్పీల్ నెంబరు. 1750/2018

**ఉత్తర్వు**

15-06-2016 వ తారీఖున జారీ చేయబడిన IIIవ అదనపు జుడిషయల్ 1వ తరగతి మేజిస్ట్రేట్ కోర్టు, రాజమండ్రి, ఈస్ట్ గోదావరి జిల్లా వారి ఫైలులో ఉన్న సి.సి.నెం. 464/2015 యొక్క డాకెట్ ఆర్డర్ నుండి ఈ క్రిమినల్ అప్పీలు ఉద్భవించినది.

2. 15-06-2016వ తారీఖు డాకెట్ ఆర్డర్ ప్రకారం పిటిషనరు సిఆర్.పి.సి. యొక్క సెక్షన్ 200 క్రింద ప్రతివాదికి వ్యతిరేకముగా ఒక ఫిర్యాదును దాఖలు చేయగా, గౌరవ మేజిస్ట్రేట్ క్రింది విధముగా ఉత్తర్వును జారీ చేసెను :

" నిందితుడు హజరయినాడు.అనేక షరతులతో కూడిన ఆదేశాలు ఉన్నప్పటికీ, కోర్టుకు హాజరగుటలో ఫిర్యాదుదారు విఫలమైనందున మరియు ఫిర్యాదుదారు తరపున ప్రాతినిధ్యం లేనందు వలన, విచారణ నిర్వహించడం ద్వారా మరింత ముందుకు వెళ్ళాలనే ఆసక్తి ఫిర్యాదుదారుకు లేదని తెలుస్తోంది. ఆ పరిస్థితులలో,హాజరు లేకుండా తరువాతి ప్రక్రియకు కొనసాగడం మాత్రమే ఈ కోర్టుకు మిగిలి ఉంది. ఫలితముగా,ఈ కేసు అప్రమేయంగాకొట్టివేయబడినది, తదనుగుణంగా నిందితుడు నిర్దోషిగా ప్రకటించబడినాడు. "

3. అప్పీలుదారు/ఫిర్యాదుదారు పైన చెప్పబడిన ఉత్తర్వు ద్వారా బాధపడి దిగువ అప్పీలేట్ కోర్టులో క్రిమినల్ అప్పీలును దాఖలు చేసెను.ఈ కోర్టులో అప్పీలును దాఖలు చేయుట కొరకు, 23-02-2018 తారీఖు ఉత్తర్వు ప్రకారం, గౌరవ సెషన్స్ జడ్జి సంబంధిత న్యాయవాదికి సదరు అప్పీలును, తిరిగి ఇచ్చి వేయవల్సినదిగా ఆదేశించింది.అందువలన, ప్రస్తుత అప్పీలు దాఖలు అయినది.

4. సిఆర్.పి.సి యొక్క సెక్షన్ 256 కింద ఫిర్యాదు కొట్టివేయబడినది.

సిఆర్.పి.సి. యొక్క సెక్షన్ 256 ప్రకారం హాజరు కాకపోవడం లేక ఫిర్యాదుదారుడు మృతి చెందినప్పుడు :

"(1) ఫిర్యాదు మీద సమన్లు జారీ చేయబడితే, మరియు నిందుతుని హాజరు కొరకు ఇవ్వబడిన రోజున (తారీఖున),లేక తరువాత ఏ రోజుకైతే (తారీఖుకైతే) వాయిదా వెయ్యబడినదో,అట్టి రోజున ఫిర్యాదుదారు హాజరు కాకపోతే, ఏదైనా దీనికి ముందు ఏమి కలిగి ఉన్నప్పటికీ, నిందుతుని నిర్దోషిగా మేజిస్ట్రేట్ ప్రకటిస్తారు,ఏదో ఒక కారణం ఉంటే తప్ప,వేరే రోజుకు కేసును వినుటను వాయిదా వేయుట సక్రమమని అతను అనుకుంటాడు:

అయితేఎక్కడయితే ఫిర్యాదుదారు ఒక అభ్యర్ధకుని (న్యాయవాది) చే గానీ లేక ప్రాసిక్యూషన్ ను నిర్వహిస్తున్న అధికారిచే గానీ ప్రాతినిధ్యం వహించబడి ఉంటే లేక ఫిర్యాదుదారుయొక్క హాజరు అవసరం లేదనే ఉద్ధేశంలో మేజిస్ట్రేట్ ఉంటే,మేజిస్ట్రేట్ ఫిర్యాదుదారు యొక్క హాజరును వర్తించకుండా చేయవచ్చును మరియు కేసుతో కొనసాగవచ్చును.

5. ఫిర్యాదుదారు హాజరు కాకపోవడం లేక ఫిర్యాదుదారు మృతి గురించి సదరు నియమం వ్యహరిస్తుంది. ఫిర్యాదుదారు ఒక అభ్యర్ధి (న్యాయవాది)చే గానీ లేక ప్రాసిక్యూషన్ ను నిర్వహిస్తున్న అధికారిచే గానీ ప్రాతినిధ్యం వహించబడి ఉంటే లేక ఫిర్యాదుదారు యొక్కవ్యక్తిగత హాజరు అవసరం లేదనే ఉద్దేశంలో మేజిస్ట్రేట్ ఉంటే, మేజిస్ట్రేట్ ఫిర్యాదుదారు హాజరును వర్తించకుండా చేయవచ్చును మరియు కేసుతో కొనసాగవచ్చును.అయితే, ఆ నిర్దిష్ట రోజున ఫిర్యాదుదారు హాజరు కాలేదనే కారణం తప్ప, ఫిర్యాదును కొట్టివేయడానికి వేరే ఇతర కారణాలను గౌరవ మేజిస్ట్రేట్ ఇవ్వలేదు.కేసును ముందుకు కొనసాగించుటకు, ఆ నిర్ధిష్ట రోజున ఫిర్యాదుదారు హాజరు అవసరమని గౌరవ మేజిస్ట్రేట్ పేర్కొనవలసినది. ఉత్తర్వులో పేర్కొనిన ఏ కారణాలు లేకపోవటం దృష్ట్యా, సిఆర్.పి.సి. సెక్షన్ 256 కింద ఉన్న నియమం దృష్ట్యా, గౌరవ మేజిస్ట్రేట్ తన వివేచనమును సరిగ్గా ఉపయోగించలేదని తెలుస్తోంది.

6. కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు సంబంధించి, ఇది వాయిదా వేసిన తేదీని పేర్కొనడంలో అప్పీలుదారు చేసిన పొరపాటు మాత్రమే అని స్పష్టంగా తెలుస్తుంది.ఈ పొరపాటు ఇష్టానుసారంగా లేదా ఉద్దేశపూర్వకంగా జరిగినది కాదు.

మరో వైపున, క్రిమినల్ అప్పీలు యోగ్యతను బట్టి దిగువ అప్పిలేట్ కోర్టుచే కొట్టివేయబడబలేదు మరియు అప్పీలుదారు యొక్క క్లెయిమ్ ను తిరస్కరించుటకు సహేతుకమైన కారణాలను రికార్డులో పొందుపరచలేదు.

7. పైన జరిపిన చర్చ దృష్ట్యా, 15-06-2016వ తారీఖు సి.సి.నెం.464/2015 కేసులో ట్రయల్ కోర్టుచే జారీ చేయబడిన ఉత్తర్వును ప్రక్కన పెట్టి క్రిమినల్ అప్పీలును అనుమతించడమైనది.

8. ఈ ఉత్తర్వు కాపీ అందిన తారీఖు నుండి ఆరు (06) నెలలలోపున పైన చెప్పబడిన కేసును పరిష్కరించవలసినదిగా ట్రయల్ కోర్టును నిర్ధేశించడమైనది.

ఇతర పిటిషన్లు,ఏవైన పెండింగులో ఉంటే అవి కూడా మూసివేయబడతాయి.

**గుడిసేవ శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి**

తేదీ: 19-11-2018.